# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, పక్కన మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, తదితరులు

- పదేళ్లల్లో నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశాం
- తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- కాపువాడలో ఎన్నికల ప్రచారం

కార్పొరేషన్, అక్టోబర్ 25: నగరంలో గత పదేళ్లల్లో జరిగిన అభివృద్ధి ప్రజలకు కనిపిస్తున్నదని, ఈ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ కోరారు. నగరంలో సాగుతున్న కాపువాడ రోడ్డు, కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, రాత్రిళ్లు వెలుగులు చిమ్ముతున్న వీధి దీపాలను చూసి ఓటు వేయాలన్నారు. నగరంలోని కాపువాడ శివాలయం వద్ద బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరించి ఓటు వేయాలని కోరారు. కాపువాడ శివాలయం నుంచి మారుతీనగర్ మీదుగా మంగళివాడ వరకు జోరుగా ప్రచారం సాగింది. మహిళలు, కార్యకర్తలు మంగళహారతులు, పూలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి జరుగలేదని, ఎక్కడ చూసినా మట్టి, ఇరుకు రోడ్లు, రోడ్లపై వంగిపోయిన కరెంటు స్తంభాలు ఉండేవని గుర్తు చేశారు. గతంలో శివారు కాలనీలకు ఆటోలు రాని పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెస్ హయాంలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వద్దకు వెళ్లి నిధులు అడిగితే వెకిలిగా నవ్వడం తప్ప రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. స్వరాష్ట్రంలో కరీంనగర్ అభివృద్ధికి నిధులు అడిగిన వెంటనే సీఎం కేసీఆర్ వందల కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నగర రూపు రేఖలు మార్చి వేశామని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంటాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి కొనసాగుతదని, కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్ రూ. 5000కు పెంచుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తోడు దొంగలన్నారు. వారికి ఓటు వేస్తే తెలంగాణను ఆంధ్రాలో కలిపేస్తారని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నీటి ముటలయ్యాయని ఎద్దేవా చేశారు. అక్కడ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తివేశారన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, ఓ వైపు కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, మెడికల్ కాలేజ్, వేంకటేశ్వర టెంపుల్, కృష్ణమందిరం నిర్మాణ పనులు సాగుతున్నాయన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వెయ్యాలని కోరారు. తనకు మళ్లీ అవకాశం ఇస్తే నగరాన్ని రాష్ట్రంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు కోల మాలతి-సంపత్, నేతికుంట యాదయ్య, నాంపెల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ల జయశ్రీ, గందె మాధవి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ కుమారుడు ప్రతీక్ రావు, నాయకులు గందె కల్పన, శ్రీనివాస్, అర్ష మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ కుమారుడు ప్రతీక్‌రావు, తదితరులు



జెండా ఊపి సాయుధ బలగాల కవాతును ప్రారంభిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గోపి

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

- ప్రజల్లో నమ్మకాన్ని కలిగించేందుకే ఫ్లాగ్ మార్చ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గోపి
- కవాతులో పాల్గొన్న సీపీ సుబ్బారాయుడు, పోలీసులు, కేంద్ర బలగాలు

రాంనగర్, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే దిశగా జిల్లా వ్యాప్తంగా పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గోపి పేర్కొన్నారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం సాయంత్రం ఆయన పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి సాయుధ బలగాల కవాతును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా పటిష్ట భద్రత నడుమ నిర్వహించేందుకు ఇప్పటికే కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ఇప్పటికే రూరల్ ప్రాంతాల్లో కవాతు నిర్వహించామని, మున్ముందు కూడా కొనసాగిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో ఎంసీసీ, ఎంసీఎంసీ, స్టాటిక్స్ సర్వైవ్‌లెన్స్ టీం, వీడియో సర్వైవ్‌లెన్ టీం, ఎంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో ఎన్నికల విధులను విజయవంతం చేయడంలో భాగంగా ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కేంద్ర బలగాలు జిల్లా యంత్రాంగంతో మమేకమై విధులు నిర్వహిస్తారని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో వీరిని కేటాయించడం జరుగుతుందని చెప్పారు. సీపీ సుబ్బారాయుడు మాట్లాడుతూ, ఎన్నికల భద్రతలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి మూడు కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు చేరుకున్నాయని, మొదట హుజూరాబాద్, కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాలకు పంపిస్తామని చెప్పారు. త్వరలో మరికొన్ని బలగాలు జిల్లాకు రానున్నాయని, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడంతో పాటు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వంటి చర్యలు చేపట్టే వారికి భయాన్ని కల్పించే దిశగా కవాతును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 5 చెక్‌పోస్టులతో పాటు ప్రతి నియోజకవర్గానికి 4 ఎస్ఎస్‌టీ బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ వద్ద సాయుధ బలగాల కవాతు ప్రారంభమై వన్ టౌన్, రాజీవ్‌చౌక్, వైశ్య భవన్, గాంధీరోడ్, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా, ఐబీ చౌరస్తా, తెలంగాణచౌక్ మీదుగా తిరిగి పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. డీసీపీలు లక్ష్మీనారాయణ, రాజు, ఏసీపీలు నరేందర్, కరుణాకర్ రావు, విజయ్‌కుమార్, మాధవి, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి నినాదాలు చేస్తున్న యువకులు

- నేను హిందువునే
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- బీజేపీ నుంచి 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 25: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో బీజేపీ నాయకులు కొరికొప్పుల అజయ్‌గౌడ్, అమరకొండ సాయికుమార్, బాగోతం ఓంప్రసాద్, తొంటి శ్రీకాంత్, దయ్యాల నరేశ్, ఓగర్ల రాకేశ్, చియల్ల హరికృష్ణ, మ్యాకల యశ్వంత్, బాగోతం హేమంత్‌తోపాటు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడారు. నేను అసలైన హిందువునని పేర్కొన్నారు. కరీంనగర్‌లో పదెకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణమందిరం నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.

### *గంగుల గెలువాలని గోకర్ణలో పూజలు*

కర్ణాటక రాష్ట్రం గోకర్ణకు ఇటీవల బొమ్మకల్ ఎంపీటీసీ ర్యాకం లక్ష్మి-మోహన్ వెళ్లారు. ఆలయంలో ఆత్మలింగంను దర్శించుకొని గంగుల కమలాకర్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన గంగుల కమలాకర్‌ను వారి ఇంటికి ఆహ్వానించి ప్రత్యేకంగా తీసుకువచ్చిన టైగర్ షేర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్‌గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, బీఆర్ఎస్ కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, దుర్శేడ్ సింగిల్ విండో చైర్మన్ గోనె నర్సయ్య, దాది సుధాకర్, వెంగళదాసు శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, ర్యాకం మోహన్, మాజీ జడ్పీటీసీ ఎడ్ల శ్రీనివాస్, మంద రాజమల్లు, కాల్వ మల్లేశం యాదవ్, ఎన్ శ్రీనివాస్, కూర నరేశ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వైజయంతి, మదాసు వెంకటేశ్వర్లు, శంకర్, బాబు, కాల్వ అశోక్, గాదె శ్రీనివాస్, జగన్‌పటేల్, తిరుపతిరెడ్డి, తోట కిరణ్, జోజిరెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, సుంకిశాల సంపత్ రావు, అంకమల్ల శ్రీనివాస్, అంజిరెడ్డి, కందుల రమేశ్‌గౌడ్, కుక్కట్ల తిరుపతి యాదవ్, మెరుగు శ్రీధర్, కోరుకంటి వేణుమాధవ రావు, ఉప్పుల శ్రీధర్, సర్వర్‌పాషా, ఆరె శ్రీకాంత్, కార్పొరేటర్లు బండారి వేణు, తుల బాలయ్య, తోట రాములు, భూమయ్యగౌడ్, గందె మహేశ్, కుర్ర తిరుపతి, ఎంపీ రమణ, సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున్ రాజేందర్, బోనాల శ్రీకాంత్, ప్రకాశ్, శ్రీనివాస్, మణి, గాండ్ల కొమురయ్య, చంద్రమౌళి, మారుతి, ప్రకాశ్, శ్రీపతిరావు, జోజిరెడ్డి, గాండ్ల లక్ష్మీనారాయణ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

## రేపటి నుంచి జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

కొత్తపల్లి, అక్టోబర్ 25 : పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) జిల్లా స్థాయి కరాటే, నెట్ బాల్ పోటీలను ఈ నెల 27, 28వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 27న అండర్-14, 17 విభాగంలో బాలబాలికలకు కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని క్రీడా ప్రాంగణంలో ఈనెల 28న అండర్- 19 విభాగంలో బాలబాలికలకు నెట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 99487 50362లో సంప్రదించాలని సూచించారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Kazipet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Pulla Padma W/o Pulla Rajender Resident of H.No. 12-78, SC Colony, Kamalapur, Karimnagar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 04 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open land Extent of 294 Sq.yds, Sy.No. 895 Situated at Opp: Substation, Kamalapur Village, Kamalapur Mandal, Karimnagar District under Registration with the Sub-Registrar Huzurabad, Huzurabad, Karimnagar District and bounded by North: Open land Sy.No. 895, South: Open land Sy.No. 895, East: Road, West: Open land Sy.No. 895.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117